క్లుప్తంగా

నీట మునిగిన పంటల పరిశీలన



మునిగిన పంటలు పరిశీలిస్తున్న అధికారులు

ఇబ్రహీంపట్నం: గోదావరి ఉధృతితో మండలంలోని కోమటికొండాపూర్, ఎర్దండి గోదావరి వైపు నీట మునిగిన పంటలను ఏడీఏ రమేశ్ శనివారం పరిశీలించారు. కోమటికొండాపూర్‌లో 320 ఎకరాలు, ఎర్దండిలో 200 ఎకరాల్లో మొక్కజొన్న, పసుపు, వరి, సోయాబిన్ పంటలు నష్టపోయినట్లు ఆయన తెలిపారు. పంటలు నష్టపోయిన రైతుల వివరాలను నమోదు చేసుకున్నామని నష్టపరిహారం చెల్లించేందుకు అంచనాలను తయారు చేసి పై అధికారులకు పంపిస్తున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఏవో రాజ్‌కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ బోరిగాం రాజు, ఎఈవోలు సాయికృప, వినోద్, రైతులు పాల్గొన్నారు.

పేదలకు సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యం



రేషన్‌కార్డులు పంపిణీ చేస్తున్న రవీందర్

మల్లాపూర్: పేదలకు సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని వనసంరక్షణ సమితి చైర్మన్ సిరిపురం రవీందర్ అన్నారు. శనివారం మల్లాపూర్ మండల కేంద్రంలో లబ్ధిదారులకు కొత్త రేషన్‌కార్డుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు పేదలు కడుపునిండా భోజనం చేసేందుకే సీఎం రేవంత్‌రెడ్డి కొత్త రేషన్‌కార్డులను పంపిణీకి శ్రీకారం చుట్టారన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఇట్టెడి నారాయణరెడ్డి, కాంగ్రెస్ నాయకులు మరిపెల్లి మల్లయ్య, మాట్ల సోమయ్య, ఎర్ర భూమయ్య, బండారి రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగుల పాలిట శాపంగా సీపీఎస్



మాట్లాడుతున్న నాగేందర్‌రెడ్డి

జగిత్యాల: సీపీఎస్ విధానం ఉద్యోగుల పాలిట శాపంగా మారిందని టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు నాగేందర్‌రెడ్డి అన్నారు. శనివారం మెట్‌పల్లి యూనిట్ శాఖ ఉద్యోగులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగుల ప్రధాన సమస్యలు పెండింగ్ బిల్లులు, ఎంప్లాయిస్ హెల్త్ స్కీం వంటివి వెంటనే పరిష్కరించాలని కోరారు. పాత పెన్షన్ కోసం పోరాటం చేద్దామన్నారు. సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహ దినాన్ని పురస్కరించుకుని కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేపడదామని చెప్పారు. అనంతరం దానికి సంబంధించిన గోడ పత్రికను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కార్యదర్శి అమరేందర్‌రెడ్డి, ట్రస్మా జిల్లా అధ్యక్షుడు వకీల్, రమేశ్, విజేందర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

సమానత్వంతోనే నిజమైన అభివృద్ధి



మాట్లాడుతున్న ఎంపీడీవో రామకృష్ణ

కోరుట్ల రూరల్: కులాలకు అతీతంగా సమానత్వం పాటించటం ద్వారానే నిజమైన అభివృద్ధి సాధ్యమని ఎంపీడీవో ఓదెల రామకృష్ణ అన్నారు. మండలంలోని అయిలాపూర్‌లో శనివారం పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎండీడీఓ పౌరుల హక్కులు, తదితర అంశాలను వివరించారు. సమానత్వం, ఐక్యత, మానవత్వం ద్వారానే విలువలు పెంపొందుతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ వై. రాజేందర్ రావు, పంచాయతీ కార్యదర్శి నవీన్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ సోషల్ మీడియా కో–ఆర్డినేటర్‌గా శివకుమార్

రాయికల్: జగిత్యాల జిల్లా యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా కో–ఆర్డినేటర్‌గా రాయికల్‌కు బొద్దుల శివకుమార్‌ను నియమిస్తూ శనివారం రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శివచరణ్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు.

తెగిన కల్వర్టులు.. వంతెనలు

- నిలిచిన రాకపోకలు
- ఇబ్బందుల్లో గ్రామస్తులు



రాయికల్ మండలం మూటపల్లి-కొత్తపేట మధ్య తెగిపోయిన కల్వర్టు

రాయికల్: మండలంలో రెండు రోజుల క్రితం కురిసిన వర్షాలతో కల్వర్టుల పైనుంచి ఉధృతంగా వర్షపునీరు ప్రవహించడంతో కల్వర్టులు, రోడ్లు తెగిపోవడంతో పాటు, రాకపోకలు నిలిచిపోయి గ్రామస్తులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. మండలంలోని మూటపల్లి నుంచి కొత్తపేట, మూటపల్లి నుంచి ఇటిక్యాల, మూటపల్లి నుంచి ఒడ్డెరకాలనీ, ధర్మాజీపేట నుంచి గాంధీ తండా, వస్తాపూర్ నుంచి లంబాడితండా, రాజనగర్ నుంచి లంబాడితండాల మధ్య నున్న కల్వర్టులు తెగిపోవడంతో ఆయా గ్రామాల ప్రజలు గ్రామంలోకి రావాలంటే నరక యాతన అనుభవిస్తున్నారు. ఇప్పటికైనా పంచాయతీరాజ్ అధికారులు, ఎమ్మెల్యే సంజయ్‌కుమార్, మాజీమంత్రి జీవన్‌రెడ్డి స్పందించి యుద్ధ ప్రాతిపదికన కల్వర్టు నిర్మాణ పనులు చేపట్టి రాకపోకలు పునరుద్ధరించేలా చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ఓటరు జాబితాపై నాయకులతో సమావేశం

జగిత్యాలరూరల్/ మెట్‌పల్లి రూరల్/ ఇబ్రహీంపట్నం /రాయికల్/పెగడపల్లి/కొడిమ్యాల/మల్లాపూర్/కథలాపూర్/కథలాపూర్/మల్యాల: స్థానిక గ్రామపంచాయతీ ఎన్నికల ఓటరు జాబితాపై శనివారం జిల్లా వ్యాప్తంగా అన్ని మండల పరిషత్ కార్యాలయాల్లో ఎంపీడీవోలు అన్ని రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. అభ్యంతరాలు ఉంటే స్వీకరించారు. త్వరలో తుది జాబితా విడుదల చేస్తామని పేర్కొన్నారు.





జగిత్యాల, మల్యాలలో నిర్వహించిన సమావేశాల్లో మాట్లాడుతున్న ఎంపీడీవోలు

సంక్షిప్త వార్తలు

పంట నష్టంపై ప్రభుత్వానికి నివేదిక అందించాం

సారంగాపూర్: బీర్‌పూర్ మండలంలో భారీ వర్షాలు వరదలకు జరిగిన పంట నష్టంపై ప్రభుత్వానికి ప్రాథమిక నివేదిక అందించామని మండల వ్యవసాయాధికారి ప్రదీప్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం బీర్‌పూర్ మండలంలోని రంగసాగర్, కమ్మునూర్, చిత్రవేణిగూడెం, తాళ్ళధర్మారం గ్రామాల్లో వరదలకు, వర్షాలకు జరిగిన నష్టంపై మండల రెవెన్యూ పరిశీలకులు (ఆర్ఐ) శ్రీనివాస్, ఎంపీడీవో భీమేశ్‌తో కలిసి పరిశీలించారు. పత్తి, వరి పంటలకు తీవ్రంగా నష్టం వాటిల్లిందన్నారు. పలు రైతుల భూముల్లో ఇసుక మేటలు ఏర్పడి, గండ్లు పడ్డాయని వీటిపై ప్రభుత్వానికి ప్రాథమిక నివేదిక పంపించినట్లు తెలిపారు. వారి వెంట ఏఈవో వినోద్, రైతులు ఉన్నారు.

ప్రొసీడింగ్ కాపీ అందజేత

రాయికల్: మండలంలోని రామాజీపేట రామాలయం షెడ్డు నిర్మాణం, ఒడ్డెలింగాపూర్ గౌడ సంఘం భవన నిర్మాణానికి ఎంపీ ధర్మపురి అర్వింద్ చొరవతో ఒక్కో భవనానికి రూ.3 లక్షలు మంజూరైనట్లు బీజేపీ మండల అధ్యక్షుడు ఆకుల మహేశ్ తెలిపారు. శనివారం బాధ్యులకు ప్రొసీడింగ్ కాపీలు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు బండారి సాయిరాజ్‌గౌడ్, పట్టిమల్ల శ్రీనివాస్, కోల శంకర్, నాగుల రమేశ్, నరేందర్, నాగరాజు, రవికిరణ్, రామాలయ కమిటీ సభ్యులు, గౌడ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ కేసుపై విచారణ చేపట్టాలని వినతి

జగిత్యాలక్రైం: తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ యూనియన్ సభ్యుడు వంగ రమేశ్‌పై ఇటీవల రవాణా శాఖ ఉద్యోగి ఇచ్చిన తప్పుడు ఫిర్యాదుపై విచారణ చేపట్టాలని టీడబ్ల్యూజేఎఫ్ యూనియన్ నాయకులు ఇమ్రాన్, రాజు, రవీందర్ ఆధ్వర్యంలో శనివారం జగిత్యాల డీఎస్పీ రఘుచందర్‌కు వినతిపత్రం సమర్పించారు.

కుక్కల దాడిలో మేకపిల్లలు మృతి

బుగ్గారం: మండలంలోఏని సిరికొండ గ్రామంలో వీధి కుక్కలు దాడిచేయడంతో మేకపిల్లలు మృతి చెందిన ఘటన శనివారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం గ్రామానికి చెందిన నక్క కొమురయ్య తన మేకల మందను ఇంటికి సమీపంలోని గుట్ట బోరు స్థలంలో చిన్నపాటి షెడ్డు ఏర్పాటు చేసి సంరక్షించుకుంటున్నాడు. శనివారం ఉదయం ఎప్పటిలాగే చిన్న మేకపిల్లలను షెడ్డులోనే ఉంచి ఇతర జీవాలతో మేపడానికి గ్రామ శివారులోని అటవీప్రాంతంలోకి వెళ్లాడు. ఈ సమయంలో గ్రామంలోని కుక్కలు కొన్ని చిన్న పిల్లలపై దాడిచేసి తీవ్రంగా గాయపర్చడంతో 13 మేక పిల్లలు అక్కడికక్కడే మృతి చెందాయి. స్థానికులు గమనించేసరికే కుక్కలు వాటిని చంపివేశాయి. మృతిచెందిన పిల్లల విలువ సుమారు లక్ష వరకు ఉంటుందని పెంపకందార్లు తెలిపారు. ప్రభుత్వ ఆదుకోవాలని బాధితుడు కొమురయ్య రోదిస్తూ కోరాడు.

పోస్టర్ ఆవిష్కరణ

కొడిమ్యాల: మండల కేంద్రంలోని ఎంపీడీవో ఆఫీస్‌లో ఎంపీడీవో స్వరూప, తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన మన పాఠశాల మన ఆత్మగౌరవం పోస్టర్‌ను శనివారం ఆవిష్కరించారు. అనంతరం ఎంపీడీవో మాట్లాడుతూ తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధర్యంలో ఈ కార్యక్రమం తీసుకోవడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం మండలాధ్యక్షుడు ఏనుగు ఆదిరెడ్డి, ప్రధాన కార్యదర్శి రాజ గంగయ్య, శ్రీనివాస్ కళ్యాణ్, మోహనా చారి సీనియర్ అసిస్టెంట్ సురేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి

మెట్‌పల్లి: విద్యార్థులు చదువుతో పాటు క్రీడలపైనా దృష్టి సారించాలని సీఐ అనిల్‌కుమార్ సూచించారు. పట్టణంలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రతిభ చాటిన విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులను సన్మానించారు. అనంతరం సీఐ మాట్లాడుతూ చదువులోనే కాకుండా క్రీడల్లోనూ రాణిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. క్రీడల్లో ఆసక్తి ఉన్న విద్యార్థులను గుర్తించి ఉపాధ్యాయులు వారిని ప్రోత్సహించాలన్నారు.

ఇన్‌స్పైర్ స్కాలర్‌షిప్‌లకు విద్యార్థుల ఎంపిక

కోరుట్ల: పట్టణంలోని మాస్త్రో జూనియర్ కళాశాలకు చెందిన నలుగురు విద్యార్థులు నేషనల్ ఇన్‌స్పైర్ స్కాలర్‌షిప్‌లకు ఎంపికై నట్లు కరస్పాండెంట్ ఆకుల రాజేశ్ శనివారం తెలిపారు.సంకోజి నిహారిక, సత్తి సీతారెడ్డి, సాయిస్త న్యూరెన్,గుండవేణి సుష్మశ్రీ ఎంపికయినట్టు పేర్కొన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులను అధ్యాపకులు అభినందించారు.

ఆదర్శ పాఠశాలలో మాక్ పోలింగ్

పెగడపల్లి: మండల కేంద్రంలోని ఆదర్శ మోడల్ స్కూల్లో శనివారం మాక్ పోలింగ్ నిర్వహించారు. ఎన్నికల నిర్వహణ, పోలింగ్, ఈవీఎం, ఓటింగ్, ఓట్ల లెక్కింపుపై విద్యార్థులకు ఉపాధ్యాయులు అవగాహన కల్పించారు. ప్రిన్సిపాల్ ప్రభాకర్‌రెడ్డి పర్యవేక్షణలో ఉదయం నుంచి సాయంత్రం వరకు పోలింగ్ నిర్వహించారు. ఈ ప్రక్రియను నిజమైన ఎన్నికల మాదిరిగానే కొనసాగింది. హెడ్ బాయ్ పదవికి ఆరుగురు బాలురు, హెడ్ గర్ల్ పదవికి ఐదుగురు బాలికలు పోటీ చేశారు. పోటీలో నిలిచిన విద్యార్థులకు గుర్తులు కేటాయించి పోలింగ్ నిర్వహించగా విద్యార్థులంతా ఓటుహక్కు వినియోగించుకున్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

శ్మశానవాటిక నిర్మాణ పనుల డబ్బులు కాజేశారని ఫిర్యాదు

మల్యాల: మండలంలోని గొర్రెగుండం గ్రామ పంచాయతీ పరిధిలో నిర్మించిన శ్మశాన వాటిక నిర్మాణ పనుల డబ్బులు మాజీ ప్రజాప్రతినిధులు కాజేశారని అదే గ్రామానికి చెందిన శేఖర్ గౌడ్ ఆరోపిస్తున్నారు. మూడేళ్ల క్రితం గ్రామ పంచాయతీ పరిధిలో డంపింగ్ యార్డు, శ్మశానవాటిక రూ.12.50లక్షల విలువైన నిర్మాణ పనులు గ్రామ పంచాయతీ అనుమతితో చేపట్టానని, దీంతో తన పేరు మీదుగానే చెక్కు ద్వారా తనకు రూ.6,14,167 చెల్లించారని తెలిపారు. మిగిలిన మొత్తం చెల్లించాలని కోరినా, పట్టించుకోలేదని, దీంతో సమాచార హక్కు చట్టం ద్వారా వివరాలు కోరగా, తాను చేసిన పనులకు మాజీ ప్రజా ప్రతినిధికి మిగిలిన మొత్తం చెల్లించారని, తాను అప్పులు చేసి, పనులు చేపడితే మరొకరికి డబ్బులు చెల్లించారని జిల్లా కలెక్టర్, పోలీసులకు సైతం ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు.

పెండింగ్ బిల్లులు మంజూరు చేయాలి

ధర్మపురి: ఉద్యోగులకు రావాల్సిన పెండింగ్ బిల్లులను ప్రభుత్వం వెంటనే మంజూరు చేసి, పీఆర్సీ అమలు చేయాలని టీఆర్టీఎఫ్ జిల్లా అధ్యక్షుడు తుంగూరి సురేశ్ డిమాండు చేశారు.శనివారం ధర్మపురిలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో టీఆర్టీఎఫ్ సభ్యత్వ నమోదు చేపట్టారు.కార్యక్రమంలో జిల్లా ప్రధానకార్యదర్శి శ్రీనివాసగౌడ్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గజభీంకార్ గోవర్ధన్, రాష్ట్ర కన్వీనర్ దాసరి భీమన్న, బండారి సతీష్, మెరుగు రమేశ్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడికి సన్మానం

గొల్లపల్లి: మండలంలోని వెంగళాపూర్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు గుండి సరళ వెంకటరమణ పదవీ విరమణ పొందగా శనివారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బాలభక్తుల అనిత కిషన్, హెచ్ఎం గంగారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నిరుద్యోగులకు ఇంటర్వ్యూలు

జగిత్యాల: జిల్లాలోని గిరిజన యువతీ, యువకులకు స్వామి రామనంద తీర్థ రూరల్ సంస్థ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1న ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నట్లు జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి రాజ్‌కుమార్ తెలిపారు. గ్రామీణ యువతీ, యువకులై ఉండాలని, ఆసక్తి గల వారు ఒరిజినల్ పాస్‌పోర్టు సైజు ఫొటో, ఆధార్‌కార్డుతో పాటు పూర్తి వివరాలతో స్వామి రామనంద తీర్థ రూరల్ సంస్థ జలాల్‌పూర్, పోచంపాడ్ మండలంలో భువనగిరి జిల్లాలో హాజరు కావాలని సూచించారు.

వైన్స్ టెండర్లలో ఆరె కటికలకు రిజర్వేషన్ కల్పించాలి

కోరుట్ల: రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే వైన్స్ టెండర్లలో ఆరె కటికెలకు 30 శాతం రిజర్వేషన్ కల్పించాలని పట్టణ ఆరెకటిక సంఘ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు పట్టణంలో శనివారం సంఘ భవనంలో మాట్లాడారు. మాంస వృత్తితో పాటు సారాయి విక్రయిస్తూ జీవనోపాధి గడిపే వాళ్లమని ప్రభుత్వాలు సారాయిని నిషేధించటంతో సారా వృత్తి లేని వాళ్లకు ప్రభుత్వం ఉపాధి కల్పించిందని కాని జీవనోపాధి కలిగి ఉన్న ఆరెకటికలకు వైన్స్ టెండర్లలో 30 శాతం రిజర్వేషన్ కల్పించి ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో సంఘ జిల్లా అధ్యక్షుడు గొడికె అశోక్, పట్టణ అధ్యక్షుడు గొడికె రాజు, మోహన్, రాములు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో అవగాహన

పెగడపల్లి: మండలంలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో శనివారం ఈసీసీఈడే నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్రాల్లో ద్వారా అందిస్తున్న ప్రీ స్కూల్ విద్య, ఎర్లీ చైల్డ్ కేర్ ఎడ్యుకేషన్ కార్యక్రమంపై చిన్నారుల తల్లిదండ్రులకు వివరించారు. విద్యతో పాటు ఆటపాటల ద్వారా పిల్లలలో శారీరక ఎదుగుదల అభివృద్ధి చెందుతుందని అంగన్‌వాడీ టీచర్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు మహేశ్వరి, సుభద్ర పాల్గొన్నారు.

రోడ్డుకు ఇరువైపులా పూలమొక్కలు నాటాలి

ఇబ్రహీంపట్నం: రోడ్డుకు ఇరువైపులా అందమైన పూలమొక్కలను నాటాలని ఎంపీడీవో ఎండీ సలీం ఉపాధి కూలీలకు సూచించారు. శనివారం మండలంలోని గోధూర్‌లో రోడ్డుకు ఇరువైపులా నాటుతున్న మొక్కలను పరిశీలించారు. మొక్కలు నాటే ప్రక్రియలో భాగంగా పిచ్చి మొక్కలను తొలగించి చదును చేసి గుంతలను తీసి మొక్కలను నాటాలని తెలిపారు. కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ వినోద్‌కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్ వంశీ, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

ఓటర్ జాబితాలో చనిపోయిన వ్యక్తుల పేర్లు తొలగించాలని వినతి

రాయికల్: మండలంలోని మైతాపూర్‌లో ఓటరు జాబితాలో చనిపోయిన వ్యక్తుల పేర్లతో పాటు, ఓటరు జాబితాలో ఓటర్ల పేర్లు రెండుసార్లు వచ్చాయని, వారి పేర్లు తొలగించాలని కోరుతూ శనివారం గ్రామానికి చెందిన తలారి రాజేశ్ ఎంపీడీవో చిరంజీవికి వినతిపత్రం అందజేశారు.

బండ శంకర్‌కు అవార్డు

జగిత్యాలటౌన్: కొన్నేళ్లుగా అనేక సామాజిక సేవా కార్యక్రమాలతో ఆపదలో ఉన్న వారికి అండగా నిలుస్తున్న కాంగ్రెస్ నాయకుడు టీపీసీసీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి బండ శంకర్‌ను బుద్ధి పీస్ అవార్డు వరించింది. జనని స్వచ్ఛంద సేవాసంస్థ పేరుతో సామాజిక సేవలో తనదైన శైలిలో ముందుకు సాగుతున్న జిల్లా కేంద్రానికి చెందిన బండ శంకర్‌ను మైత్రి పీస్ ఫౌండేషన్ వారు బుద్ధి పీస్ అవార్డుకు ఎంపిక చేశారు. పంజాబ్ చండీఘడ్‌లోని రాడిసన్ హోటల్లో నిర్వహించిన కార్యక్రమంలో పంజాబ్ గవర్నర్ గులాబ్‌చంద్ కటారియా చేతుల మీదుగా శంకర్ పీస్ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా బండ శంకర్‌ను జగిత్యాలకు చెందిన పలువురు అభినందించారు.

సీపీఎం జిల్లా కన్వీనర్‌గా బచ్చల వినోద్



వినోద్

జగిత్యాలటౌన్: సీపీఎం జిల్లా కన్వీనర్‌గా బచ్చల వినోద్ ఏకగ్రీవంగా ఎన్నికై నట్లు కమిటీ సభ్యురాలు ఇందూరి సులోచన తెలిపారు. శనివారం జగిత్యాల పట్టణంలోని సీపీఎం జిల్లా కార్యాలయంలో సులోచన అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర నాయకులు లెల్లెల బాలకృష్ణ మాట్లాడుతూ జిల్లాలోని పేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాల కోసం సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ఏడాది పాటు పోరాటం చేశామని రానున్న రోజుల్లో ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. సమస్యలపై జరిగే పోరాటం సీపీఎం పార్టీ ఆ వర్గాలకు అండగా నిలుస్తుందన్నారు. సమావేశంలో సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి పుప్పాల శ్రీకాంత్, ఎంఏ చౌదరి, నాయిని శారద, కోమటి చంద్రశేఖర్, మల్యాల సురేష్, మహిపాల్ నాయక్, బొర్ర శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



కోరుట్లటౌన్: పట్టణంలోని వినోభారోడ్ ప్రధాన రహదారి మధ్యలో నీటితో ఉన్న గుంత ప్రమాదకరంగా మారింది. ఈ రహదారి వెంట రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని కాలనీ ప్రజలు వాపోతున్నారు. వానలు కురవడంతో నీరు నిలిచి పెద్ద నీటి గుంతలా తయారయ్యింది. గుంతలో రాళ్లు తేలి ఉన్నాయి, ద్విచక్ర వాహనంపై వెళ్లేటపుడు గుంత దాటే క్రమంలో కింద పడ్తున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు పరిశీలించి, అవసరమైన చర్యలు చేపట్టాలని కాలనీ ప్రజలు కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
రవీందర్, మున్సిపల్ కమిషనర్, కోరుట్ల, సెల్ నంబర్: 9849905880

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9705346639, 9440061630, 9705346643

వినాయక మండపాల్లో ప్రత్యేక పూజలు



జగిత్యాల: కుంకుమపూజలు చేస్తున్న మహిళలు



కోరుట్లలో రుద్రాభిషేకం

జగిత్యాలరూరల్: మండలంలోని పొరండ్ల గ్రామంలోని రెడ్డి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.

జగిత్యాల: జిల్లా కేంద్రంలోని విజయసాయి రెసిడెన్సీ అపార్ట్‌మెంట్‌లో ప్రతిష్ఠించిన గణనాథునికి శనివారం కుంకుమపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితుల ఆధ్వర్యంలో మహిళలు భక్తి శ్రద్ధలతో కుంకుమపూజలు నిర్వహించారు.

కోరుట్ల: పట్టణంలోని ఆదర్శనగర్‌లో సంయుక్త్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం గణేష్ మండపంలో రుద్రాభిషేకం ఘనంగా నిర్వహించారు. **మల్లాపూర్:** మండలంలోని పలు మండపాల్లోగణేశులకు ప్రత్యేక పూజలు చేశారు.

బహ్రెయిన్‌లో వినాయక ఉత్సవాలు

రాయికల్: బహ్రెయిన్‌లోని నాస్ లేబర్ క్యాంప్‌లో శనివారం వినాయక ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. వివిధ ప్రాంతాలకు చెందిన తెలుగు వారు వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో రాదారపు సతీశ్‌కుమార్, వెంకటేశ్, రాజేందర్, సుమన్, కిరణ్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



పూజలు నిర్వహిస్తున్న జిల్లా వాసులు

రాహుల్‌గాంధీ దిష్టిబొమ్మ దహనం

కథలాపూర్: బీహార్‌లో ఏఐసీసీ నేత రాహుల్‌గాంధీ ప్రధానీ మోడీపై అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆరోపిస్తూ బీజేపీ నాయకులు ఏఐసీసీ నేత రాహుల్‌గాంధీ దిష్టిబొమ్మను శనివారం కథలాపూర్‌లో దహనం చేశారు. మండిపడ్డారు. ప్రధాని కుటుంబీకులపై ఆరోపణలు చేయడం దారుణమని, వెంటనే బహిరంగంగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీజేపీ మండలాధ్యక్షుడు మల్యాల మారుతి, కిసాన్‌మోర్చా జిల్లా అధ్యక్షుడు కొడిపెల్లి గోపాల్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.



కథలాపూర్ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న నాయకులు

మల్యాల: ప్రధాని నరేంద్ర మోడీపై రాహుల్ గాంధీ వ్యాఖ్యలను నిరసిస్తూ శనివారం రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను మండల కేంద్రంలో బీజేపీ నాయకులు దహనం చేశారు. ప్రధాని మోదీ తల్లిపై రాహుల్ వ్యాఖ్యలపై వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. బీజేపీ నాయకులను పోలీసులు అరెస్టు చేయగా, కింది స్థాయి బీజేపీ నాయకులు రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం చేశారు.

మేడిపల్లి: బీహార్‌లో రాహుల్ గాంధీ, మోదీ తల్లిపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా మేడిపల్లి మండల కేంద్రంలో ఉమ్మడి మండల బీజేపీ శాఖ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం చేసి నిరసన తెలిపారు. కార్యక్రమంలో మేడిపల్లి మండల అధ్యక్షుడు చిట్యాల సురేష్, బీమారం మండల అధ్యక్షుడు నాగం శివకుమార్, పార్లమెంటు కో కన్వీనర్ దశరథ్ రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

ఉద్యోగ విరమణ పొందిన వారికి అండగా ఉంటాం

జగిత్యాలక్రైం: పోలీసు శాఖలో ఉద్యోగ విరమణ పొందిన వారికి పోలీసు శాఖ అండగా ఉంటుందని జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్ అన్నారు. పదవీ విరమణ పొందిన బీర్‌పూర్ ఏఎస్సై రవీందర్, సారంగాపూర్ హెడ్‌కానిస్టేబుల్ మహ్మద్ మొయినొద్దీన్‌లను జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగ నిర్వహణలో అంకిత భావంతో పనిచేసి అందరి మన్ననలు పొందడం ఎంతో అభినందనీయమన్నారు. విధుల్లో ఎన్ని సమస్యలు వచ్చినా ఎదుర్కొని పనిచేసి పదవీ విరమణ పొందడం అభినందనీయమన్నారు. అనంతరం వారిని పోలీసు వాహనంలో ఎక్కించి పోలీసు బ్యాండ్ మేళాతో ఘనంగా వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో ఆర్ఐ వేణు, పోలీసు కుటుంబ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతీ ఉద్యోగికి విరమణ సహజం

జగిత్యాలఅగ్రికల్చర్: ప్రతీ ఉద్యోగికి ఉద్యోగ విరమణ సహజమని డీఆర్డీఏ పీడీ రఘువరన్ అన్నారు. సెర్ప్ డీపీఎం దేశ్‌పాండే విజయలక్ష్మి పదవీ విరమణ సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గత 24 ఏళ్లుగా వివిధ హోదాల్లో పనిచేసి పేదలతో మమేకమై విధులను విజయవంతంగా నిర్వహించిన విజయలక్ష్మి అందరికీ ఆదర్శణీయమన్నారు. కార్యక్రమంలో జెడ్పీ అదనపు సీఈవో నరేశ్, డీపీవో మదన్‌మోహన్, సెర్ప్ ఏపీడీ సునీత, డీపీఎంలు, శ్రీనిధి ఆర్ఎం, వివిధ జిల్లాల సెర్ప్ అధికారులు పాల్గొన్నారు.